# మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ల కొరకు ప్రచారం




మంథని ప్రతినిధి, ప్రజాక్రాంతి, ఫిబ్రవరి 02: మంథని డివిజన్ పరిధిలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు తదనంతరం డిగ్రీ విద్య కోసం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంథనిలో చేరాలని,తమ కళాశాలలో డిగ్రీ విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎం.డి.తాహేర్ హుస్సేన్ విద్యార్థులతో పేర్కొన్నారు. ముందస్తు అడ్మిషన్ ప్రచార కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలుర మంథని, ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలికల మంథని, ముత్తారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలను సందర్శించి ఆయా కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని విద్యార్థులతో సమావేశమై కళాశాలలో ఉన్న కోర్సుల వివరాలను, కళాశాల అందిస్తున్నటువంటి సదుపాయాలను గురించి వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసి కోఆర్డినేటర్ కృష్ణ, అకాడమిక్ కోఆర్డినేటర్ పరిశయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్. లక్ష్మీనారాయణ, గ్రంధ పాలకులు డాక్టర్ .భరత్, అధ్యాపకులు సతీష్, అమర్నాథ్ , ముకుందము, రజిత, శ్రీనివాస్ పాల్గొన్నారు.






GOVERNMENT JUNIOR COLLEGE MUTHARAM (MANTHANI)
DIST: PEDDAPALLY, PIN: 505184 COLLEGE CODE 34013 , ESTABLISHED 2008

అనుదినం... జనపక్షం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల అడ్మిషన్లకై ప్రచారం

**నవతెలంగాణ-మంథని**




మంథని డివిజన్ పరిధిలోని ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ విద్య కోసం మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలని కళాశాల అధ్యాపకులు ప్రచారం నిర్వహించారు. ఈ కళాశాలలో డిగ్రీ విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని డిగ్రీ అడ్మిషన్ల ముందస్తు ప్రచారాన్ని ప్రారంభిస్తున్నామని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎండీ తాహేర్ హుస్సేన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసీ కోఆర్డినేటర్ కృష్ణ, అకాడమిక్ కోఆర్డినేటర్ పరిశయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్. లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

Estd. 1938
ఆంధ్రప్రభ
www.prabhanews.com
Journalism first!

# డిగ్రీ అడ్మిషన్ల కోసం ప్రచారం

**మంథని రూరల్, ఫిబ్రవరి 2 (ప్రభన్యూస్):** మంథని డివిజన్ పరిధిలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు తదనంతరం డిగ్రీ విద్య కోసం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంథనిలో చేరాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ తాహేర్ హుస్సేన్ ఆధ్వర్యంలో అడ్మిషన్ల కోసం ప్రచారాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఎండి తాహేర్ హుస్సేన్ మాట్లాడుతూ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. ముందస్తు అడ్మిషన్ ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలుర మంథని, ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలికల మంథని, ముత్తారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలను సందర్శించి ఆయా కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని విద్యార్థులతో సమావేశమై కళాశాలలో ఉన్న కోర్సుల వివరాలను, కళాశాల అందిస్తున్నటువంటి సదుపాయాలను గురించి వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసి కోఆర్డినేటర్ కృష్ణ అకాడమిక్ కోఆర్డినేటర్ పరిశయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ లక్ష్మీనారాయణ, గ్రంథ పాలకులు డాక్టర్ .భరత్, సతీష్, అమర్నాథ్, ముకుందం, రజిత, శ్రీనివాస్ పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు